# 108, 102 అంబులెన్స్ సేవలపై సమగ్ర ఫిజికల్ ఆడిట్ నిర్వహించిన నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షేక్

అలంపూర్ ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) "ప్రజల ప్రాణాల పరిరక్షణే మా పరమావధి" అనే సంకల్పంతో బుధవారం ఐజ ప్రభుత్వ హాస్పటల్ యందు 108, 102 అంబులెన్స్ సేవలపై నేషనల్ క్వాలిటీ ఆడిటర్ ఫయాజ్ షేక్ సమగ్ర ఫిజికల్ ఆడిట్ నిర్వహించారు. ఉద్యోగమే బాధ్యత –
– సేవే దైవం -- శ్రమే మా ఆయుధం -- ప్రజల ఆరోగ్యమే మా ఆకాంక్ష" అనే నినాదంతో 108 సిబ్బంది ప్రతిరోజూ ప్రజా క్షేత్రంలో అంకితభావంతో సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా ఐజ లో అంబులెన్స్‌లో ఉన్న ప్రతి మెడికల్ పరికరాన్ని నిశితంగా తనిఖీ చేశారు. అత్యవసర సమయాల్లో ఒక క్షణం కూడా విలువైనదే" అన్న దృష్టితో ఆక్సిజన్ సిలిండర్లు, సక్షన్ యంత్రాలు, మానిటర్లు, స్ట్రెచర్లు తదితర పరికరాల పనితీరును పరిశీలించారు. మందుల నిల్వలు, వాటి గడువు తేదీలు, స్టాక్ రిజిస్టర్, పేషెంట్ కేర్ రికార్డులు, కాల్ లాగ్ బుక్స్ వంటి పత్రాలను సమీక్షించారు. సేవల నాణ్యతే మా గుర్తింపు" అన్న ఉద్దేశంతో సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో స్పందించే విధానం, రోగుల నిర్వహణ, పరిశుభ్రత ప్రమాణాలు, భద్రతా నియమాలను కూడా పరిశీలించారు. సేవలను మరింత మెరుగుపరచేందుకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ నర్సింలు, పైలెట్లు శ్రీధర్, భార్గవ్, అహ్మద్ పాల్గొని అవసరమైన వివరాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా మేనేజర్ రత్నమయ్య మాట్లాడుతూ "108 అంబులెన్స్ సేవలు ప్రజలకు అత్యవసర సమయంలో వేగవంతమైన, నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి" అని తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన శాసనసభ్యులు విజయుడు



అలంపూర్ ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)
జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గశీలో పేద కుమార్తెల వివాహాలకు ఆర్థిక సహాయం అందించేందుకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు 515 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఆలంపూర్ చౌరస్తా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయిజ, ఉండవల్లి, మానవపాడు, ఇటిక్యాల, ఆలంపూర్, వడ్డేపల్లి, ఎర్రవల్లి మండలాల చెందిన లబ్ధిదారులు పాల్గొన్నారు. ప్రతి చెక్కు ?1,00,116 విలువతో ఈ పథకాలు పేదలకు గొప్ప ఆర్థిక భరోసా అందిస్తున్నాయి. అనంతరం మాట్లాడిన ఎమ్మెల్యే విజయుడు 515 మందికి ఆర్థిక సహాయం అందించడం నాకు సంతోషకరమని తెలిపారు. ఆలంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తాను అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, మున్సిపల్ చైర్మన్లు, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకృషిని ప్రశంసించారు.

# హైకోర్టు తీర్పుపై 1969 ఉద్యమకారుల హర్షం



గద్వాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)
1969 తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోవాలన్న హైకోర్టు తీర్పు నేపథ్యంలో, జిల్లాకు చెందిన ఉద్యమకారులు బుధవారం జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం ఉద్యమకారులకు ప్రభుత్వం తక్షణమే సహాయం అందించాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు కె. మోహన్‌రావు, కొట్టం రవి, కె. వెంకట రామిరెడ్డి కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. హైకోర్టు తీర్పును అమలు చేసి 1969 తెలంగాణ ఉద్యమకారులకు ఉచిత భూమి, పెన్షన్, ఆరోగ్య భద్రత కల్పించాలని వారు కోరారు. కలెక్టర్ సమస్యలను సానుకూలంగా పరిగణిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం 1969 తెలంగాణ పోరాటంలో ప్రాణాలు కోల్పోయిన అమర వీరులు పాశం సర్వారెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పాలాభిషేకం నిర్వహించి, హైకోర్టు తీర్పుపై హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సంఘ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగ్యమ్మ, లక్ష్మణ స్వామి, బీసన్న, హుస్సేన్ సాబ్, అమీర్, శ్రీకాంత్,

# నీటిని పొదుపుగా వాడుకోవాలి: కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్



చేవెళ్ల, ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 14వ వార్డులో నీటి వనరులను సంరక్షించాల్సిన అవసరం ఉందని కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం రజక నగర్, అంబేద్కర్ నగర్ (పోచమ్మ గుడి) ప్రాంతాల్లో పాడైన బోర్ మోటర్లను మరమ్మతు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలు నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. చిన్న చిన్న అవసరాల కోసం తరచూ బోర్లు వేయడం వల్ల మోటార్లు కాలిపోవడంతో పాటు ప్రజాధనం వృథా అవుతుందని తెలిపారు. అందువల్ల అందరూ జాగ్రత్తగా నీటిని వినియోగించి, ప్రజాసంపత్తిని కాపాడాలని కోరారు. అదేవిధంగా వార్డులో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను అభ్యర్థించారు. వార్డులో నెలకొన్న సమస్యలను దశల వారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

# డిపిఆర్వో అరిఫుద్దీన్ ను సన్మానించిన విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న



గద్వాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిపిఆర్వో అరిఫుద్దీన్ 2 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా నడిగడ్డ జర్నలిస్ట్ సేవా సమితి అధ్యక్షుడు, విజన్ ఆంధ్ర స్టాఫ్ రిపోర్టర్ టి.వీరన్న శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు వరప్రసాద్, కె.రవికుమార్, బి.కె.సురేష్, మహేంద్ర, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేల



ధన్వాడ ఫిబ్రవరి 25 ( వుదయం ప్రతినిధి) ధన్వాడ మండల కేంద్ర పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో బుధవారం విద్యార్థులు జెడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం స్వా పరిపాలన దినోత్సవం నిర్వహించారు విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయుల బాధ్యత చేపట్టారు విద్యార్థులకు తరగతి గదిలో వివిధ సబ్జెక్టని బోధించారు ఉపాధ్యాయుల పాత్ర విద్యార్థులకు బాధ్యత రైకంగా క్రమశిక్షంగా ఉండాలని సూచించింది మరియు విద్యార్థులు పై చదువులకు వెళ్లి మంచిగా చదువుకొని ఉద్యోగాలు సంపాదించాలని ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ఈ సమావేశంలో తెలిపారు విద్యార్థులకు అవగాహన కలిగించడానికి విద్యార్థులు ఉపాధ్యాయులు అయిన వేళ ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఒక్కరోజు ఉపాధ్యాయులైన విద్యార్థులు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



సంగారెడ్డి, ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించే క్రమంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య బుధవారం పరీక్షల తొలి రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, షాహిన్ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును, పరీక్షల నిర్వహణ విధానాన్ని నిశితంగా పరిశీలించారు. విద్యార్థుల హాజరు వివరాలను ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోనే ప్రశ్నాపత్రాలను తెరిచారా లేదా అన్నది పరిశీలించారు. సీసీటీవీ నిఘా మధ్య ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో తాగునీటి సదుపాయం, మెడికల్ కిట్‌తో ఏఎన్ఎం అందుబాటులో ఉండటం, టాయిలెట్ వసతులు వంటి మౌలిక సదుపాయాలను కూడా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.
పరీక్షలు పూర్తైన వెంటనే ఆన్సర్ షీట్లను తగిన పోలీసు బందోబస్తు మధ్య నిర్దేశిత కేంద్రాలకు సురక్షితంగా తరలించాలని సూచించారు. ఎలాంటి కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పూర్తి పారదర్శకతతో, పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో సంబంధిత పరీక్షా కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ మరియు అధికారులు పాల్గొన్నారు.

# కంది గ్రామంలో రోడ్డు విస్తరణ -- నూతన బసవేశ్వర విగ్రహ ప్రతిష్ఠ హామీ.



సంగారెడ్డి ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) కంది గ్రామంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న బసవేశ్వర విగ్రహాన్ని తొలగించాల్సి వచ్చిందని, దానికి ప్రత్యామ్నాయంగా మూడు లక్షల రూపాయల విలువ గల నూతన బసవేశ్వర విగ్రహాన్ని జాతీయ రహదారి 65 (చీఎ-65) పక్కన కేటాయించిన స్థలంలో ప్రతిష్ఠించి అందజేస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో కంది మాజీ సర్పంచ్ బుగ్గన గారి వీరేశం, యువజన అధ్యక్షులు బుగ్గన గారి మల్లికార్జున్, బుగ్గన గారి కాశీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో గీతం అధ్యాపకుడికి ఉత్తమ పత్ర అవార్డు



సంగారెడ్డి జిల్లా, పటాన్చెరు ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) గీతం అధ్యాపకుల కృషి మరోసారి విద్యారంగ నిపుణుల పశంసలను అందుకుంది. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పి. శ్రీధర్ ఫైనాన్స్ ట్రాక్ లో మొదటి స్థానం పొంది, ఉత్తమ పత్ర అవార్డును గెలుచుకున్నారు. బెంగళూరులోని క్రైస్ట్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇటీవల నిర్వహించిన వ్యాపార ఆవిష్కరణ, పరివర్తనపై అంతర్జాతీయ సమావేశం (×జఖీదీ× 2026)లో ఆయన ఈ ప్రశంసలందుకున్నారు. 'స్థిరమైన పరివర్తన, ఆర్థిక మార్కెట్లు: పర్యావరణ హిత సాంకేతిక సంస్థలలో ఐబీసీ పాత్ర' అనే శీర్షికన డాక్టర్ శ్రీధర్ సమర్పించిన పరిశోధనా పత్రం సమీక్ష మండలి మన్ననలను చూరగొంది. ఇది ఎంతో వాస్తవికంగా, లోతైన పరిశోధనతో, చక్కని భావ ప్రకటనలో ఎంతో స్పష్టంగా ఉందని ప్రశంసించింది. సదస్సు నిర్వాహక కమిటీ కూడా ఈ పత్రం విద్యాపరంగా అభిప్రాయాలను సూటిగా వెల్లడించిందని, సమావేశ ఇతివృత్తానికి సంబంధించిన ఔచిత్యానికి అనుగుణంగా ఉందని పేర్కొంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ బిజినెస్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తాతో సహా గీతం నాయకత్వం ఈ విజయాన్ని సాధించిన డాక్టర్ శ్రీధర్‌ను అభినందించింది. ఇదే స్ఫూర్తిని ఇక ముందు కూడా కొనసాగించమని ఆయనను ప్రోత్సహించింది. గీతంలో వందేమాతరం 150వ వార్షికోత్సవంహైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో బుధవారం వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని స్ఫూర్తిదాయకంగా జరుపుకున్నారు. వందేమాతరం పూర్తి గీతాన్ని సామూహికంగా పాడారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రేరేపించిన, జాతీయ ఐక్యత, మాతృభూమి పట్ల భక్తికి ప్రతీకగా నిలిచిన జనాదరణ పొందిన కూర్పుకు ఈ కార్యక్రమం ద్వారా నివాళు లర్పించారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన దేశవ్యాప్త ఉత్సవాలలో భాగంగా ఈ వేడుకలను నవంబర్ 2025 నుంచి నవంబర్ 2026 వరకు ఏడాది పొడవునా జాతీయ గీతం స్మారకోత్సవం నిర్వహిస్తున్న విషయం విదితమే.
భారతదేశ గొప్ప సాంస్కృతిక వారసత్వం, దేశభక్తి పట్ల తమ గౌరవాన్ని పునరుద్ఘాటిస్తూ గీతం అధ్యాపకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# వాహనదారులకు హెల్మెట్లు అందజేసిన జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్

## జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



గద్వాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఐడీఓసీ కార్యాలయం ఎదుట 'అరైవ్ అలైవ్' రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కేవలం నినాదం కాదని, ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే సామాజిక బాధ్యతను గుర్తు చేసే ఉద్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో ప్రాణ నష్టం కుటుంబాలకు తీరని లోటని అందువల్ల ప్రతి వాహనదారుడు రహదారి నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. హెల్మెట్ ధరించడం చలానా భయంతో కాదని, ప్రాణాలను కాపాడే రక్షణ కవచమని స్పష్టం చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం పూర్తిగా మానుకోవాలని, అతివేగం, రాంగ్ రూట్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. సేఫ్టీ ఫస్ట్-- మీ కోసం మీ కుటుంబ సభ్యులు ఇంటివద్ద ఎదురుచూస్తున్నారు" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని ప్రతి ప్రయాణం జాగ్రత్తగా చేయాలన్నారు.
జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి పని చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికంగా జరగవని అతివేగం, నిర్లక్ష్యం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రధాన కారణాలు అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరు రహదారి నియమాలను కచ్చితంగా పాటించాలన్నారు. ప్రతి ఒక్కరు బైక్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ."మీరు సురక్షితంగా ఉంటేనే మీ కుటుంబం సంతోషంగా ఉంటుంది"అనే సందేశంతో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వాహనం నడపాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. నేటి నుంచి కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రతి వ్యక్తి హెల్మెట్ ధరించాలని లేకుంటే అనుమతించడం జరగదు అని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిఎస్పీ మొగలయ్య, సి.ఐ టంగుటూరి శ్రీను, ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు, పోలీస్ సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ లైసెన్స్ లేనిది డ్రైవింగ్ చేయద్దు మరికల్ సీఐ భగవంత రెడ్డి

మరికల్ ఫిబ్రవరి 25 ( వుదయం ప్రతినిధి) మరికల్ మండల కేంద్రంలోని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ గారి ఆదేశాల మేరకూూతీతీఅజవ చాశ్రీఅజవ కార్యక్రమం భాగంగా ఇందిరాగాంధీ చౌరస్తా మరికల్ సీఐ భగవంతు రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు రోడ్డుపైన వెళ్లే ప్రతి వాన దారుడు కచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని మరియు ఎలిమెంట్ కార్ డ్రైవింగ్ చేసేవాళ్లు తప్పకుండా సీటు బెల్ట్ పెట్టుకోవాలని ఆయన అన్నారు ఒకవేళ నియమాలు పాటించకుంటే డ్రైవింగ్ లైసెన్స్ రద్దు అవుతాదని ఆయన అన్నారు ప్రతి ఒక్క వాహనదారులు ఈ నియమా అని పాటించి పక్క వారికి అవగాహన కలిగించాలని ఆయన అన్నారు
ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాము డ్రైవర్స్ తోపాటు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జిల్లాలో మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...

జగిత్యాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లాలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు 30 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించడం జరిగింది జనరల్ కోర్సులకు సంబంధించి 6879 ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1029 విద్యార్థులు హాజరు కాగా 253 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు మొదటి రోజు ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయి స్థానిక ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్రంలో కల్పించిన సౌకర్యాలు విద్యార్థుల హాజరు శాతం పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించారు అలాగే అదనపు కలెక్టర్ రెవెన్యూ బిఎస్ లత కోరుట్లలోని ప్రభుత్వ బాలుర బాలికల కళాశాలను మెట్పల్లి బాలుర జూనియర్ కళాశాల నలంద జూనియర్ కళాశాల లను సందర్శించి పరీక్ష జరుగుతున్న తీరును పరీక్ష కేంద్రాల్లో కల్పించిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక విద్యార్థి పదినిమిషాలు లేటుగా రావడం వల్ల అనుమతించలేదు జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని జిల్లాలో మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని జిల్లా పరీక్షల కన్వీనర్ బి నారాయణ తెలిపారు

# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లు



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపీఎస్‌జిల్లాలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో, జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ గారు సంగారెడ్డి ప్రభుత్వ మహిళా జూనియర్ కాలేజ్, సెయింట్ ఆంథోని కాలేజ్, ఎస్.వి జూనియర్ కాలేజ్‌లలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అమలులో ఉన్న భద్రతా ఏర్పాట్లు, మెడికల్ ఎమర్జెన్సీ టీమ్, అభ్యర్థులకు కల్పించిన కనీస వసతులు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్.ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ఎవరూ గుంపులుగా తిరగడానికి అనుమతి ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించబడుతున్నందున, పరీక్ష కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ సెంటర్లు తెరిచి ఉంచరాదని తెలిపారు.



# పార్టీలకు అతీతంగా అభివృద్ధే నా లక్ష్యం : ఎమ్మెల్యే నాయిని

### 52, 6వ డివిజన్‌లలో రూ.2.30 కోట్ల పనులకు శ్రీకారం



హనుమకొండ, ఫిబ్రవరి 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :ఎన్నికల వరకే రాజకీయాలు, అభివృద్ధి విషయంలో మాత్రం పార్టీలకు అతీతంగా ముందుకు సాగుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం రోజున నియోజకవర్గ పరిధిలోని 52వ డివిజన్, 6వ డివిజన్‌లలో సుమారు రూ.2.30 కోట్ల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీలు, వర్షపు నీటి పారుదల సదుపాయాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే పలు ప్రాంతాల్లో దెబ్బతిన్న డ్రైనేజీ పరిస్థితులను స్వయంగా గమనించారు. వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. నయీంనగర్ ప్రధాన నాలాకు అనుసంధానంగా ఉన్న కాలనీల నాలాలను పరిశీలించిన ఎమ్మెల్యే, డ్రైనేజీ నిల్వలు తరచుగా శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని మున్సిపల్ శాఖ అధికారులకు సూచించారు. వర్షాకాలంలో నీటి నిల్వల సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ప్రతి డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని పరిష్కరిస్తున్నాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి ప్రాథమిక అవసరాలు మెరుగుపడితేనే జీవన ప్రమాణాలు మెరుగవుతాయి అని అన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని, నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ స్వాతి, చెన్నం మధు, మాజీ డిప్యూటీ మేయర్ అశోక్ రావు, డివిజన్ అధ్యక్షులు తడుక సుమన్, శివాజీ నాయకులు బొమ్మతి విక్రమ్, సుగుణకర్ రెడ్డి, బాలు, దేవేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశ్విన్ అధికారులు ఈఈ రవి కుమార్, డిఈ సారంగం, ఏఈ హరికుమార్ కాలనీ వాసులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉండాలి- డి.ఎం హెచ్.ఓ డాక్టర్ ఏ అప్పయ్య

హనుమకొండ, ఫిబ్రవరి 25 (వుదయం జిల్లా ప్రతినిధి) :ప్రతి ఒక్కరికి సిపిఆర్ పై అవగాహన ఉంటే ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని కాపాడవచ్చునని హనుమకొండ డి.ఎం హెచ్.ఓ డాక్టర్ ఏ అప్పయ్య పేర్కొన్నారు. 100 రోజుల హెల్త్ క్యాంపెన్లో భాగంగా హనుమకొండ డి.ఎం హెచ్.ఓ కార్యాలయంలో ఆర్బీఎస్కే కు చెందిన ఐదు బృందాల డాక్టర్లు మరియు సిబ్బందికి సి పి ఆర్( కార్డియో పల్మనరీ రిససిటేషన్) శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శిక్షణ పొందిన వారు పాఠశాలలో సిపిఆర్ పై శిక్షణ అందించడం జరుగుతుందని డాక్టర్ అప్పయ్య తెలిపారు. మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ సాయి కృష్ణ, డాక్టర్ పద్మశ్రీలు మేని క్వీన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించగా అనంతరం ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు తిరిగి డిమాన్ స్టేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు డాక్టర్ దుర్గాప్రసాద్ డాక్టర్ కుమారస్వామి డాక్టర్ రవీందర్ డాక్టర్ ప్రతాపరెడ్డి, డాక్టర్ కవిత డాక్టర్ ప్రణీత, డాక్టర్ క్రాంతి కుమారి, డాక్టర్ సంధ్యారాణి, హెచ్ఈఓ శ్రీనివాసరెడ్డి బృంద సభ్యులు పాల్గొన్నారుజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండ



## పర్యాటక కేంద్రంగా తీగలనాగారం చెరువు అభివృద్ధి?ఒక కోటి 35 లక్షలతో ఫెన్సింగ్ పనులకు శంకుస్థాపన..



అమీనాపూర్, ఫిబ్రవరి 25(వుదయం)బీరంగూడ డివిజన్ పటేల్‌గూడ పరిధిలోని తీగలనాగారం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని సంకల్పించామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. చెరువు పరిధిలో రూ.1 కోటి 35 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఫెన్సింగ్ నిర్మాణ పనులకు బుధవారం ఉదయం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పటేల్‌గూడ పరిధిలోని వివిధ కాలనీల ప్రజల సౌకర్యార్థం చెరువు అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే చెరువు బండ్ పనులు పూర్తి చేసినట్లు వెల్లడించారు. చెరువు అన్యాక్రాంతం కాకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని చెరువుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, హెచ్ఎండబ్ల్యూఎస్ ఇరిగేషన్ ఈఈ మల్లేష్, డిఈ రాజశేఖర్, ఏఈ గులాం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధన అభ్యసన ప్రక్రియలను చేపట్టాలి.

### జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, పెసర ప్రభాకర్ రెడ్డి



మధిర,ఫిబ్రవరి25 వుదయం ప్రతినిధి. అకాడమిక్ సందర్శనలో భాగంగా మధిర మండలములోని సిరిపురం ప్రాథమిక పాఠశాల,సిరిపురం హరిజనవాడ ప్రాథమిక పాఠశాల,సిరిపురం ఉన్నత పాఠశాలలో జిల్లా అకాడమిక్ అధికారి సందర్శించడం జరిగింది దీనిలో భాగంగా ఉన్నత పాఠశాలలో తరగతి గది పరిశీలన మరియు ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న ఎవ్రీ చైల్డ్ రీడ్స్ అనే కార్యక్రమాన్ని మరియు ఫౌండేషనల్ లెర్నింగ్ సర్వే కోసం జరుగుతున్న సన్నద్ధతను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో రెండు మూడవ తరగతి విద్యార్థులతో పాఠ్యాంశాలు చదివించిన అనంతరం వర్కు బుక్కుల కరెక్షన్ ను పరిశీలించారు. అనంతరం ఆయన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రతి తరగతిలోని ప్రతి విద్యార్థి చదివేలాగా ప్రోత్సహించాలని విద్యార్థుల స్థాయికి అనుగుణంగా బోధనఅభ్యసన ప్రక్రియలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతా నిర్వహణ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలి



భూపాలపల్లి ఫిబ్రవరి 25 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం మంథని వారి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని గ్రామ సర్పంచి వంగ మమత తెలియజేశారు. రాఘవరెడ్డి పేట గ్రామంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు గ్రామీణ బ్యాంక్ టేకుమట్ల వారి సౌజన్యంతో బ్యాంకు విషయాలపై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో ముఖ్యంగా బ్యాంకు ఖాతాలు నామిని ప్రాముఖ్యత రుణ సౌకర్యాలు, కేవైసీ అప్డేట్, ఇన్సూరెన్స్ ల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగ మమత – శ్రీధర్ ఉప సర్పంచ్ గుమ్మడి నిర్మల– మల్లేష్ వార్డు సభ్యులు ఎడ్ల అరుణ వడ్లకొండ సుజాత తక్కల్లపల్లి సుజాత మరియు టీజీబి టేకుమట్ల మేనేజర్ రాము సార్ మరియు, గ్రామ పంచాయతీ సెక్రెటరీ నాగేంద్రబాబు , సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అశోక్ పూజిత సుధాకర్ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ పవన్ మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

# డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు మరికల్ సీఐ భగవంతు రెడ్డి

మరికల్ ఫిబ్రవరి 25 ( వుదయం ప్రతినిధి ) మరికల్ మండల కేంద్రంలోని బుధవారం తిరుమల ఫంక్షన్ హాల్ లో డ్రైవర్లకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఎఖూ ఆదేశాల మేరకు మరికల్ సీఐ భగవంత్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రైవర్ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు ఈ సమావేశంలో మాట్లాడుతూ రెండవ విడత భాగంగా తెలంగాణ రాష్ట్రం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాలు అరికట్టడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు టాక్స్ ఆటో జీప్ డ్రైవర్లకు కంటి పరీక్షలు సరిగా ఉన్నావే లేవని కంటి డాక్టర్ల తో పరీక్షలు నిర్వహించారు ఒకవేళ కళ్ళు బాగా కనిపెడకుంటే వారికి గ్లాసులు తెచ్చుకోమని చెప్పారు ఈ కార్యక్రమంలో మరికల్ ఎస్సై రాము నర్వ ఎస్సై నరేష్ డాక్టర్ సునీల్ వైద్య సిబ్బంది డ్రైవర్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# సమ్మయ్యకు నివాళులు అర్పించిన కౌన్సిలర్ శ్రీనివాస్



పరకాల టౌన్, ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) : పరకాల మున్సిపాలిటీ 19 వ వార్డుకు చెందిన ఒంటేరు సమ్మయ్య అనారోగ్యంతో బుధవారం రోజున మరణించారు. ఒంటేరు సమ్మయ్య మృతదేహానికి పరకాల 19 వ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్య శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు. కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఒంటేరు సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటనకు కారణమైన హంతకులందరిని అరెస్టు చేయాలి

### కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థికంగా కుటుంబాన్ని ఆదుకోవాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్

నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) జిల్లాలోని నాగర్ కర్నూల్ మండలం పరిధిలోని కుమ్మెర జాతర సందర్భంగా జరిగిన ఒక కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ గ్రామ పెత్తందారులు ఆ కుటుంబం పట్ల అనుసరించిన తీరు సమాజాన్ని తలదించుకునే విధంగా ఉందని రెండు నెలల పసికందు మరణానికి కారకులైన రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 8 మందిని వెంటనే అరెస్టు చేయాలని బాధిత కుటుంబానికి భరోసా కల్పించి ఆర్థికంగా సహాయం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితుల కుటుంబాన్ని పరామర్శిస్తూ వారి కుటుంబానికి అండగా ఉంటామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్ ధర్నా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడటం జరిగింది ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ భూపాల్ మాట్లాడుతూ కుమ్మెర గ్రామంలో రెండు నెలల పసిబిడ్డను అత్యంత క్రూరంగా అమానవీయంగా కాలితో తన్ని హత్య చేసిన ఆ గ్రామ అగ్రకుల పెత్తందారులు మధుసూదన్ రెడ్డి సతీష్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి కన్నిరెడ్డి మరికొందరిపై ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంతోపాటు హత్యా నేరం కింద కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు మల్లన్న జాతర పండగలు ఉత్సవాలలో కులవివక్ష అగ్రకుల దురహంకారంతో ప్రజల మధ్య కులవిద్వేషాలు సృష్టించడం, దేవుడి దగ్గర అందరూ సమానము కాదని అహంకారము ప్రదర్శించడంవల్ల ఈ ఘటన జరిగిందన్నారు. దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చెల్లిస్తాం కానీ రశీద్ ఇవ్వండని అడిగినందుకు సుమారు మూడున్నర గంటలపాటు గణేష్ అనే యువకుడిని చితక బాధారని చెప్పారు. తన భర్తను కొట్టవద్దని తన తమ్ముడిని కొట్టవద్దని గణేష్ అక్క కీర్తి భార్య మౌనిక ఎంతగా బ్రతిమిలాడిన కాళ్లు మొక్క దానికి ప్రయత్నం చేసిన కాళ్లతో తన్నారు తప్ప కనికరించలేదు రెండు నెలల పసిబిడ్డ ఉంది నా భర్తను కొట్టకండి చంపకండి అని వేడుకున్న చివరికి ఏమాత్రం కనికరం లేకుండా అమానవీయంగా మానవ మృగంలా రెండు నెలల పసిబిడ్డపై కూడా కాలితో తన్ని క్రూరంగా పసిబిడ్డను హత్య చేశారని చెప్పారు ఈ ఘటన సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు



సంఘటన ఈ నెల 18న జరిగితే పోలీసులు బాధితులే అగ్రకుల పెత్తందారులపైన దాడి చేసినట్లుగా బాధితులపై కేసులు నమోదు చేయడం సిగ్గుచేటు అన్నారు బాధితులను వెంటబడి వెంబడించి దాడి చేసి చెప్పరాని బూతులు తిట్టి కాలుతో తన్ని పసిబిడ్డను హత్య చేసిన హంతకులను మాత్రం పోలీసులు ఒక కంటకనిపెట్టారని చెప్పారు చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పే పోలీసులు హంతకులకు న్యాయం బాధితులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రమేష్ పుప్పాల శ్రీకాంత్ ఉపాధ్యక్షులు పద్మశ్రీ పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధన్ పర్వతాలు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు సహాయ కార్యదర్శి పొదిల రామయ్య కొంపల్లి అశోక్ మధు తారా సింగ్ వెంకటేష్ మల్లికార్జున్ వెంకటస్వామి బాలస్వామి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు రక్షణ కరువు

### బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమారెడ్డి



వుదయం, సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి, 25: రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో మహిళలకు రక్షణ కరువైందని బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి ఉమా రెడ్డి అన్నారు సిద్దిపేటలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ సిద్దిపేట కాళ్లకుంట కాలనీకి చెందిన వివాహిత మహిళపై కాంగ్రెస్ నాయకుడు అత్యాచారయత్నం చేయడం దారుణమని ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎక్కడికక్కడ మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాలు పెరిగిపోయాయని ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ఆమె మండిపడ్డారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుడు తాము ఏం చేసినా చెల్లుతుందని అహంకారంతో ఒక మహిళపై అత్యాచారయత్నం చేసి గాయపరచడం సిగ్గుచేటని, ఇలాంటి దుండగులను కఠినంగా శిక్షించాలని ఆమె అన్నారు. పోలీసు యంత్రాంగం ఇలాంటి సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని దుండగులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ప్రభుత్వాలు మహిళా సాధికారత అంటూ ఎన్ని కార్యక్రమాలు చేపట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సమాజంలో మహిళలకు రక్షణ లేదని, పట్టపగలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపై ఎన్ని రక్షణ చట్టాలు తీసుకొని వచ్చిన ఏలాంటి ప్రయోజనం చేకూరడం లేదని మహిళా చట్టాల పైన మగవాళ్లకు నిర్బంధ శిక్ష ఇవ్వడంతో పాటు నేరానికి పాల్పడ్డ వారిపై కఠినమైన శిక్షలు ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా శిక్షించినప్పుడే కొంత వరకు సమాజంలో అరికట్టగలుగుతామని అన్నారు. బాధిత మహిళకు భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు

# రేగొండ మండల టిఆర్పి పార్టీ మహిళా అధ్యక్షురాలుగా సాధు అనిత శ్రావణ్ నియామకం

### .2025లో టిఆర్పి జెండా ఎగుర వేయాలి.

### టిఆర్పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్.

భూపాలపల్లి ఫిబ్రవరి 25 వుదయం ప్రతినిధి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోతెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రవి పటేల్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా రేగొండ మండల టీఆర్పీ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా సాధు అనిత శ్రావణ్ ని నియమించడం జరిగింది. అలాగే పలువురు నాయకులు, కార్యకర్తలు తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. అనంతరం రవి పటేల్ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో రాబోయేది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల పాలనేనని స్పష్టం చేశారు. తీన్మార్ మల్లన్న నేతృత్వంలో 2028లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రానుందని, బీసీ ముఖ్యమంత్రిగా తీన్మార్ మల్లన్న ని చేయడమే లక్ష్యంగా పార్టీ పనిచేస్తుందని తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గం నుంచి తొలి ఎమ్మెల్యే స్థానాన్ని సాధించడమే లక్ష్యంగా, క్షేత్రస్థాయిలో గడపగడపకు ప్రచారం నిర్వహిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను ఏకం చేసి పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. "మేము ఎంతో ? మాకు అంత" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ రాజ్యాధికార



లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. పార్టీ ముఖ్య మేనిఫెస్టోలో భాగంగాఉచిత విద్యఉచిత వైద్యంరైట్ టు రీకాల్‌భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండు ఎకరాల భూమి పంపిణీవంటి కార్యక్రమాలను అమలు చేయడమే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని రవి పటేల్ పేర్కొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

వుదయం, సిద్దిపేట ప్రతినిధి ఫిబ్రవరి, 25:గజ్వేల్ నియోజకవర్గంలోని రాయపోల్ మండలం మంతూర్ గ్రామానికి చెందిన దండు మల్లయ్య అత్తమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మంగళవారం మంతూర్ గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి ఆవేదనను పంచుకున్నారు. అనంతరం తనవంతుగా ఆర్థిక సహాయం అందజేసి, ఇలాంటి క్లిష్ట సమయంలో పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# చెంచుల సమస్యపై జిల్లా కలెక్టర్కు జాతీయ మానవ హక్కుల సంఘం ఆదేశాలు.



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి)నాలుగేళ్లుగా చెంచులకు ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు అందకపోవడంపై ఆగ్రహం.బాధితుల తరుపున హై కోర్టు న్యాయవాది వినోద్ హిందుస్థానీ ఫిర్యాదు

నాలుగు వారాల్లో సమస్యను పరిష్కరించాలని గడువు

నాగర్ కర్నూలు జిల్లా, అమ్రాబాద్ మండలం, వటవర్లపల్లి గ్రామ పరిధిలోని రాయలేటి పెంటకు చెందిన చెంచులకు ప్రభుత్వం జారీ చేసిన ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాదారు పాసుపుస్తకాలు అందచేయకుండా ఇబ్బందులకు గురిచేస్తూన్న అధికారుల వైనంపై హైకోర్టు న్యాయవాది వినోద్ హిందూస్థానీ చేసిన ఫిర్యాదుపై జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్రంగా స్పందించింది. నాలుగు వారాల్లో సమస్యను పరిష్కరించి నివేదిక అందజేయాలని జిల్లా కలెక్టర్కు గడువు విధించింది. ఈ సందర్భంగా న్యాయవాది వినోద్ హిందూస్థానీ మాట్లాడుతూ, రాయలేటి పెంటకు చెందిన చిగుర్ల పెద్దమ్మతో సహ మరో 8 మందికి ప్రభుత్వం 2022 లో ఆర్.వో.ఎఫ్.ఆర్ పట్టాలు మంజూరు చేసిందని, కానీ ఆ పట్టాలు లబ్దిదార్లకు అందజేయకుండా సంబంధిత అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహించి బాధితులను ఇబ్బందులకు గురిచేశారు అని తెలిపారు. రెవిన్యూ అధికారులకు, కలెక్టర్కు ఎన్నో సార్లు మొర పెట్టకున్నా సమస్యను పరిష్కరిచలేదని దీనికి తోడు ఫారెస్ట్ అధికారులు పట్టా భూమిని దున్నుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని "శక్తి" స్వచ్ఛంద సంస్థ కార్యకర్త నల్లపోతుల పెద్దిరాజు తెలియజేయడంతో బాధితుల తరుపున ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కేసులు నమోదు చేయాలని కోరారు. చెంచుల హక్కులను పరిరక్షించేలా ఆదేశాలు జారీ చేసిన ఎన్ హెచ్ ఆర్ సీ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# పేట కోర్టు ముందు 3వ రోజుకు చేరుకున్న దీక్షలు



నారాయణపేట టౌన్ ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి)న్యాయవాదుల వృత్తి నిర్వహణలో తమ బాధ్య తలు నిర్వహిస్తున్న న్యాయ వాదుల పరిరక్షణ చట్టం వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేస్తూ నారాయ ణపేట జిల్లా కోర్టు ముందు చేపట్టిన రీలే నిరాహార దీక్షలు బుధ వారం3వ రోజుకు చేరుకున్నాయి.ఇప్పటివరకు జరిగిన దాడులలో దాదాపు 51 మంది న్యాయవాదులు బలైన కారణంగా ప్రభుత్వ పరిశీలనలో ఉన్న న్యాయ వాద పరిరక్షణ బిల్లును వెంట నే చట్టంగా మార్చాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా నలుమూలల నుండి జరుగుతున్న న్యాయ వాద పాదయాత్రలకు మద్ద తుగా నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్ ఆధ్వర్యంలో రెండవ రోజు నిరాహార దీక్ష కొనసాగింది. ఈ దీక్షలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, సీని యర్ న్యాయవాది నారా యణ ఇతర న్యాయవాదులు నిరాహార నిరాహార దీక్షలో కూర్చున్నరు. న్యాయవాదు లకు పూలమాలనేసి కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘు వీర్ యాదవ్,కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నందు నామాజీ కూర్చోబెట్టా రు. ఈ కార్యక్రమంలో నరసిం హులుయాదవ్ ,విజయభాస్కర్ రెడ్డి టి రామచంద్రయ్య, రవికుమార్ ,శ్రీకాంత్ చామకూర, వినోద్ కుమార్, అమిరుద్దీన్ ,క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్‌లో సంగారెడ్డి విద్యార్థికి కాంస్య పతకం

సంగారెడ్డి ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి)

సీఎం కప్--2025 రాష్ట్రస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా, సంగారెడ్డి జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన విద్యార్థి ప్రణవ్ కాంస్య పతకం సాధించారు.పోతిరెడ్డిపల్లిలోని శ్రీ చైతన్య స్కూల్లో 10వ తరగతి చదువుతున్న ప్రణవ్, కఠిన సాధనతో రాష్ట్రస్థాయిలో ఈ ఘనత సాధించడం గర్వకారణమని తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్‌ను తోటి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్తులో జాతీయస్థాయిలోనూ మంచి ఫలితాలు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం అవుతుంది

**: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేద ప్రజలను మోసం చేసింది**

**ఏ గ్రామాన్ని చూసినా నేటికీ ఇందిరా గాంధీ గారు ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు కనిపిస్తున్నాయి**

మహబూబ్ నగర్ నియోజకవర్గ పరిధిలోని హన్వాడ,కొత్తపేట గ్రామంలో , రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ రోజు హన్వాడ మరియు కొత్తపేట గ్రామాలలో నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, లబ్ధిదారులతో కలిసి ఇళ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, " గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో పేదలను మోసం చేసింది. కానీ ప్రజా ప్రభుత్వం పేదల కోసం నిజమైన సంక్షేమాన్ని అమలు చేస్తోందని. స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం అని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా నిరుపేదల ఎన్నో సంవత్సరాల కల నేడు నిజమవుతోందని, నేటికీ ఏ గ్రామాన్ని చూసినా నాడు ఇందిరా గాంధీ గారు ఇచ్చిన లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు ఆశ్రయంగా నిలిచాయి" అని అన్నారు.

అర్హులైన లబ్ధిదారులను పూర్తిస్థాయి



పారదర్శకతతో ఎంపిక చేసి, మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇండ్లు డబ్బు జమ చేస్తున్నామని స్పష్టం చేశారు. గూడు లేని కుటుంబాలకు భద్రత, ఆత్మవిశ్వాసం, గౌరవాన్ని అందించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని, ప్రతి పేద కుటుంబానికి స్వంత ఇల్లు నిర్మించే వరకు తన కృషి ఆగదని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బుద్ధరాం సుధాకర్ రెడ్డి ,హన్వాడ మండల్ ప్రెసిడెంట్ మహేందర్ ,సర్పంచ్ ఇస్నత్ సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మెర ఘటన మాటలకు అందని మహావిషాదం

*నిందితులకు అండగా నిలిచిన రాజకీయ నాయకుల పై కేసులు పెట్టాలి*

*దేవుడి దర్శనం కోసం వస్తే రజక కుటుంబం పై దాడి చేస్తారా*

*భర్తను వదలాలని బిడ్డను పాదాల వద్ద పెడితే తన్ని చంపుతారా*

*మహేంద్ర నాథ్ పుట్టిన గడ్డ*

*పై ఇంతటి దుర్మార్గమా*

*పసికందును చంపిన మానవ మృగాలకు శిక్ష పడాలి*

*అధికార పార్టీకి తొత్తులుగా పోలీసులు*

*పోలీసు డ్రెస్సుకు గౌరవం లేకుండా చేస్తున్నారు*

*అంబేద్కర్ సాక్షిగా న్యాయం కోరుతున్న కుటుంబానికి అన్యాయమే*

*నిందితులను అరెస్టు చేయకపోతే అసెంబ్లీలో నిలదీస్తాం*

*బాధితులు ఫిర్యాదు చేస్తే వారిపైనే కేసులు పెడతారా*

*కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబం పై దాడి మాయని మచ్చ*

*కుమ్మెర బాధితుల పరామర్శ లో కేటీఆర్*



నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి) జిల్లా లోని నాగర్ కర్నూల్ మండలంలోని కుమ్మెరలో జరిగిన ఘటన మాటలకు అందని మహా విషాదమని...రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై అసెంబ్లీ సాక్షిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కుమ్మెర ఘటనలు రెండు నెలల చిన్నారిని కోల్పోయిన కుటుంబం చేస్తున్న దీక్షా శిబిరాన్ని బుధవారం కేటీఆర్ సందర్శించి బాధితులను పరామర్శించారు. ఘటనకు సంబంధించిన విషయాలను బాధితులు చంద్రకళ, గణేష్, మౌనిక లను అడిగి తెలుసుకున్నారు. వారికి అండగా ఉంటామని న్యాయం జరిగే వరకు పోరాడుతామని కేటీఆర్ భరోసా అందించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మండల పరిధిలోని కుమ్మెర మల్లన్న జాతరలో దర్శనం కోరిన

చంద్రకళ కుటుంబాన్ని అధికారం,రాజకీయ అహం, స్థానిక ఎమ్మెల్యే అండలు చూసుకుని వేలాదిమంది ప్రజల సమక్షంలో ఆ కుటుంబాన్ని సూటిపోటి మాటలతో అవమానించడవే కాకుండా ఈ విషయాన్ని ప్రశ్నించిన చంద్రకళ కుమారుడు గణేష్ ను జాతరలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కొబ్బరికాయల దుకాణంలో తీసుకువెళ్లి 8 మంది విచక్షణారహితంగా బండ బూతులు తిడుతూ... చంద్రకళ మౌనిక గణేష్ లపై దాడికి దిగడమే కాకుండా... తన రెండు నెలల చిన్నారి ముఖం చూసి అయినా తన భర్తను వదిలి పెట్టాలని కాళ్ళ వేళ్ళపడి తన కూతురిని శ్రీనివాస్ రెడ్డి తుకారాంరెడ్డి తదితరుల కాళ్లపై చిన్నారిని పెట్టి వేడుకుంటుండగా అదే కాలితో దయా దాక్షిణ్యం లేకుండా తన్నడం ద్వారా చికిత్స పొందుతూ రెండు నెలల చిన్నారి ప్రాణాలు వదిలిందని కేటీఆర్ అన్నారు. ఈ ఘటన తనను కలిచి వేసిందని బాధితుల నోటితో వారి మాటలు వింటుంటే కళ్ళు చెమర్చాయి అన్నారు.అహంకారంతో కొట్టిన కుమ్మెర సర్పంచ్ ఇతర ఏడుగురిపై చట్ట రిత్యా చర్యలు తీసుకొని వారిని శిక్షించకపోతే అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ లో జరుగుతున్న అరాచక పాలనపై నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్రంలో సాగుతున్నది పేరుకే ప్రజా పాలన అని... సాగుతున్నది మాత్రం అరాచక పాలన అని కేటీఆర్ దిగబట్టారు. కుమ్మెర ఘటన మాటలుకు అందని మహావిషాదమని నిందితులకు అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే ఇతర రాజకీయ నాయకులపై కూడా కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి పుట్టపాక మహేంద్ర నాథ్ పుట్టిన గడ్డ పై ఇంతటి దుర్మార్గం చోటుచేసుకుని సామాజిక న్యాయం పుట్టిన గడ్డపైనే ఇలాంటి కుల వివక్షతో కూడిన దుర్మార్గపు దాడి హత్య జరగడం అమానుషమన్నారు. పసికందులు చంపిన మానవ మృగాలకు శిక్ష పడాలని అందుకు అవసరమైన అన్ని సెక్షన్ లలో నిష్పక్షపాతంగా పోలీసులు కేసులు నమోదు చేసి నిందితులను అందరిని వెంటనే అరెస్టు చేసి తమ నిజాయితీని చాటుకోవాలని పోలీసులకు సూచించారు. పోలీసులు అధికార పార్టీ కి ఆ పార్టీ నాయకులకు గులాములుగా మారి పోలీసు యూనిఫారంకు గౌరవం లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 18వ తేదీన ఘటన జరిగితే అదే రోజు నాగర్ కర్నూల్ పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వస్తే బాధితుల దరఖాస్తులు పక్కనపెట్టి సదరు డి.ఎస్.పి అధికార పార్టీకి చెందిన కుమ్మెర సర్పంచ్ ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమాచారం ఇచ్చి కౌంటర్ ఫిర్యాదులు తీసుకొని బాధితులపైనే తప్పుడు కేసులు బనాయించి పోలీసులు కాంగ్రెస్ పార్టీ పట్ల తమకు ఉన్న విధేయతను చాటుకున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని కేటీఆర్ ఆరోపించారు. 19వ తేదీ నుంచి నిరంతరాయంగా రెండు నెలల చిన్నారి మృతి చెందిన ఘటనపై గణేష్ కుటుంబానికి గొంతుకోగా సమాజమంతా నిలబడి న్యాయం చేయాలని నినదీస్తుంటే పోలీసులు స్థానిక కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు తమ పార్టీ నాయకులను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారే తప్ప బాధితులకు న్యాయం చేయలేదని ఆయన ఆరోపించారు. ఈ ఘటనను సమాజానికి తెలిసే విధంగా చేసిన ధర్మ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు విశారదన్ మహరాజ్ కు అండగా నిలిచిన వివిధ ప్రజా సంఘాలు మహిళా సంఘాలు బీసీ సంఘాలు వివిధ రాజకీయ పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా గణేష్ కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం గణేష్ కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్గ్రేషియా తో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేదాకా నిందితులపై శిక్ష పడేదాకా పోరాటాలను సాగిస్తామని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరపున తక్షణ సహాయంగా లక్ష రూపాయలు అందించడం జరిగిందని భవిష్యత్తులో ఆ కుటుంబానికి అండగా ఉంటూ ఇంటిని నిర్మించి పాలు పొంగించే కార్యక్రమానికి తానే స్వయంగా వస్తానని కేటీఆర్ సభ ముఖంగా హామీ ఇచ్చారు. దేవుడి దర్శనం కోరిన కుటుంబం పై దాడి చేయడవే కాకుండా రెండు నెలల చిన్నారిని చంపిన దుర్మార్గులు,మానవ మృగాలకు కొమ్ముకాస్తున్న వారిని కూడా వదిలిపెట్టబోమని ఈ సందర్భంగా కేటీఆర్ హెచ్చరించారు. పసి గుడ్డను కోల్పోయి ఆ కుటుంబం రోడ్డున పడితే కనీసం కనికరం లేకుండా ఈ ప్రభుత్వం వ్యవహరించడం నిందితులకు పోలీసులు అండగా నిలవడం బట్టి చూస్తే ఈ రాష్ట్రంలో అరాచక పాలనకు తెరలేపారని స్పష్టమవుతుందన్నారు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో అనేకం చోటు చేసుకుంటున్నాయని వచ్చే నెల 16వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో శాసనమండలి సమావేశాలలో రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనపై పాలకులను గల్ల పట్టి నిలదీస్తామని కేటీఆర్ ఈ సందర్భంగా అన్నారు. రెండు నెలల పసిగుడ్డకు మతం కులం రాజకీయం అంటే తెలుసా... పుట్టిన తర్వాత పుట్టుకొచ్చే కులాలు మతాలపై 21వ శతాబ్దంలో కూడా ఇలాంటి అవమానియా ఘటనలు జరగడం బాధాకరమన్నారు. ఈ వ్యవస్థను చూసి తలవదించుకోవాల్సిన దుస్థితిని కాంగ్రెస్ పాలకులు తీసుకువచ్చారని ఆయన దుయ్య బట్టారు. రాష్ట్రంలో ఇలాంటి అరాచక ఘటనలకు కులాలు మతాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా నిలబడదామని కేటీఆర్ పిలుపునిచ్చారు. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న,మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఎంజాయ్ యాదవ్, జైపాల్ యాదవ్, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇసాక్, బీఆర్ఎస్ నాయకులు రాజారామ్ యాదవ్, చిలకమర్రి నరసింహ, బత్తుల రాజు, నిన్నపనేని నరేందర్, బైకాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్--అలైవ్' కార్యక్రమంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

**జిల్లా పోలీస్ కార్యాలయంలో నో హెల్మెంట్ నో ఎంట్రీ అమలు**

**జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు**



గద్వాల ఫిబ్రవరి 25 (వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'అరైవ్--అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం రెండవ దశలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో "నో హెల్మెంట్ నో ఎంట్రీ " అమలు పరుస్తున్నట్లు, అలాగే జిల్లాలోని ఆటో, లారీ, టాక్సీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించబడినట్లు జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. డ్రైవర్ దృష్టి సామర్థ్యం రోడ్డు భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, స్వల్ప నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశముందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తన ఆరోగ్యం, ముఖ్యంగా కంటి చూపు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాహనం ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో, డ్రైవర్ ఫిట్‌నెస్ కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అవసరమైతే తగిన చికిత్స తీసుకుని కళ్లద్దాలు ఉపయోగించాలని సూచించారు. 'అరైవ్--అలైవ్' కార్యక్రమం ప్రధాన లక్ష్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు, ప్రయాణికులు సీట్‌బెల్ట్ వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తూ, పరిమిత వేగంతో ప్రయాణించాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ముఖ్యమని స్పష్టం చేశారు. అలాగే ఇకపై ఏదైనా అవసరం పడి పోలీస్ కార్యాలయానికి వచ్చే ద్విచక్ర వాహనదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి రావాలని, అలాగే ఫోర్ వీలర్ లో వచ్చే వారు సీట్ బెల్ట్ ధరించి రావాలని లేని యెడల ఆఫీసు లోనికి అనుమతించడం జరగదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కేశంకర్, గద్వాల్ డిఎస్పీ వై. మొగిలయ్య, స్పెషల్ బ్యాంకింగ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్ సర్కిల్ ఆఫీసర్ టంగుటూరి శ్రీను, గద్వాల్ పట్టణ ఎస్ఐలు సతీష్ కుమార్ రెడ్డి, జహంగీర్, గద్వాల ట్రాఫిక్ ఆర్ఎస్ఐ బాలచంద్రుడు, సిబ్బంది, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు రమణవాణి, తహిరిన్, శ్రావణి, నర్సింగ్ ఆఫీసర్స్ ఈశ్వరమ్మ, శ్రీకాంత్, ఏ.ఎన్.ఎమ్ లు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి


## : స్థానికుల డిమాండ్

సంగారెడ్డి ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ముందు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని స్థానికులు బుధవారం డిమాండ్ చేశారు. పాఠశాలలో ప్రస్తుతం 824 మంది విద్యార్థులు చదువుకుంటుండగా, పాఠశాల ప్రధాన రహదారిపై ఉండటంతో విద్యార్థులు రోజూ రోడ్డు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. వేగంగా వెళ్తున్న వాహనాల కారణంగా విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఇంటర్ పరీక్షల్లో పొరపాటు జరగనీయొద్దు

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

నారాయణపేట టౌన్ ఫిబ్రవరి 25(వుదయం ప్రతినిధి)ఇంటర్ పరీక్ష లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధ వారంనారాయణపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేద సరస్వతి జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్రవ్యా ప్తంగా బుధవారం ఇంటర్మీ డియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్షలకు నిర్వహణ కు గాను అధికారులు జిల్లాలో మొత్తం 15 పరీక్షా కేంద్రాలను అధికా రులు ఏర్పాటు చేశారు. బుధ వారం కలెక్టర్ పట్టణంలోని కూరగాయల మార్కెట్



రోడ్ మార్గంలోని వేద సరస్వతి జూనియర్ కళాశాలపరీక్ష కేంద్రాన్ని పరిశీలించి ఎంత మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని?, ఎంతమంది గైర్హాజరు అయ్యారని ఆ కళాశాల ప్రిన్సిపల్ నడిమింటి శేషమ్మ ను అడిగి తెలుసుకు న్నారు. తొలి రోజు ఎవరైనా 9:05 నిముషాల తర్వాత కేంద్రానికి వచ్చారా ? అని ప్రశ్నించగా ఎవరూ రాలేదని అందరూ నిర్ణీత సమయం లోనే వచ్చారని ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులకు తాగునీటి వసతి కల్పించా రా? లేదా? సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారా? ఎన్ని కెమె రాలను అమర్చారని అడిగి తెలుసుకున్నారు.తర్వాత కేంద్రంలోని గదులకు వెళ్ళి పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.